# నేడు సాలూరు మున్సిపల్ ఆఫీస్ లో పిజిఆర్ఎస్

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూన్ 15 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సోమవారం సాలూరు మున్సిపల్ ఆఫీసులో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాలూరు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి పిజిఆర్ఎస్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీన్ని గమనించి, తమ సమస్యలను తెలియజేయవచ్చని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ సాలూరులో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా ఆదేశించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రధానమంత్రి మోదీతో విశాఖలో అంతర్జాతీయ యోగ దినోత్సవం






- జూన్ 21న ఘనంగా నిర్వహణ
- ప్రజల తరలింపుకు 2085 బస్సులు
- కలెక్టర్ హరేందర్ ప్రసాద్ సమీక్ష

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, జూన్ 15 :** జూన్ 21న బీచ్ రోడ్డులో జరగనున్న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.

ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందర్ ప్రసాద్ ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల తరలింపునకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల్లోనే ప్రయాణించాలి అని స్పష్టంచేశారు. ప్రైవేటు వాహనాలకు అనుమతి లేదన్నారు.

2085 బస్సులు – ఆటోలు, టాటా మేజిక్‌లతో కూడిన భారీ రవాణా వ్యూహం

జిల్లా అంతటా ప్రజల తరలింపునకు 2085 బస్సులను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఆర్టీసీ బస్సులు – 1300
పట్టణ ప్రాంతాలకు – 800
గ్రామీణ ప్రాంతాలకు – 500
ప్రైవేటు బస్సులు – 885

అలాగే ఆటోలు, టాటా మేజిక్ వాహనాలనూ వినియోగించనున్నారు.

ఈ బస్సులన్నీ జూన్ 20 మధ్యాహ్నం 2 గంటలకే ఆయా నియోజకవర్గాలకు చేరుకోవాల్సి ఉంటుంది. తెల్లవారుజామున 5 గంటలకు ప్రజలు తాము కేటాయించబడిన మార్కింగ్ ప్రాంతాల్లో నిలబడేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి బస్సుపై బ్యానర్, పికప్-డ్రాప్ పాయింట్లు స్పష్టంగా ఉంటాయన్నారు.

**ప్రతి వార్డు సచివాలయానికి ప్రత్యేక భాధ్యత :**

ప్రతి బస్సుకు సచివాలయం కార్యదర్శులను ఇన్‌చార్జిగా నియమించనున్నారు. వార్డుల వారీగా ప్రజల తరలింపును సమన్వయం చేయాల్సిన బాధ్యతను స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

టీషర్టులు, మేట్లు ఉచితం

**కార్యక్రమం అనంతరం స్నాక్స్ ప్యాకెట్లు:**

యోగ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరికీ ఉచితంగా టీషర్టులు, మేట్లు అందజేస్తారు.

కార్యక్రమం అనంతరం స్నాక్స్ ప్యాక్ అందించనున్నారు. అందులో: కేక్, బిస్కెట్ ప్యాకెట్, అరటిపండు, పల్లి చిక్కీ, టాటా గ్లూకోజ్ ప్యాకెట్ వాటర్ బాటిల్,అలాగే ఇతర జిల్లాల నుంచి వచ్చే వారికి అల్పాహారం అందించేందుకు ఆయా జిల్లాల యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

బీచ్ రోడ్ అంతటా విభజన – ప్రాంతాల వారీగా కేటాయింపు

ప్రధాన వేదికగా ఉండే బీచ్ రోడ్ లో విభిన్న ప్రాంతాల ప్రజల కోసం ప్రత్యేక కేటాయింపులు చేశారు.

పెందుర్తి, అనకాపల్లి ప్రాంతాలకు – లా కాలేజ్ రోడ్
విజయనగరం జిల్లాకు – మధురవాడ ఐటీ సెజ్
శ్రీకాకుళం జిల్లాకు – తిమ్మాపురం నుంచి భీమిలి వరకు

ప్రతి కంపార్ట్‌మెంట్‌లో 600 మందికి పాల్గొనగల సామర్థ్యం ఉందని కలెక్టర్ తెలిపారు.

**పీఎం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు:**

జూన్ 21 ఉదయం 6:30 గంటలకు ప్రధానమంత్రి మోదీ బీచ్ రోడ్డులో వేదిక వద్దకు చేరుకొని కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక రోజు ముందే నగరానికి రానున్నారని తెలిపారు.

**ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతం చేద్దాం:**

ఈ సమావేశంలో శాసనసభ్యులు గణబాబు, పి.విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ యాదవ్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేషన్ చైర్మన్లు గండి బాబ్జీ, సీతంరాజు సుదాకర్, బీజేపీ నేతలు పరశు రామరాజు, ఆర్టీసీ అధికారులు, ఇతర శాఖల ప్రాజెక్టు డైరెక్టర్లు పలు సూచనలు చేశారు.

ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తల సమన్వయంతో ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ హరేందర్ ప్రసాద్ పేర్కొన్నారు.






# చింతపల్లి హనుమాన్ జిమ్ జట్టువిజేత








**ది యూనిటీ కప్ సీజన్ 3 క్రికెట్**

**చింతపల్లి పెన్ పవర్ జూలై 15 :** చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర ది యూనిటీ కప్ చింతపల్లి సీజన్ 3 క్రికెట్ పోటీలలో చింతపల్లికి చెందిన హనుమాన్ జిమ్ జట్టు విజేతగా నిలిచింది. నిర్వాహకులు దొండ చిన్న, మండి భూషణం, అర్ గోవింద్, వజ్రపు లోకేష్ ల ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ఉత్సాహంగా నిర్వహించిన ఈ పోటీలకు క్రీడాభిమానుల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ టోర్నమెంటులో వివిధ మండలాలకు చెందిన 49 జట్లు పాల్గొనగా చింతపల్లికి చెందిన హనుమాన్ జిమ్, సిసిసి జట్లు తుదిపోరులో నిలవడం గమనార్హం. అయితే గత రెండు సీజన్లలో చింతపల్లికి చెందిన ఏ జట్టు తుది వరకు ఆడి కప్పు సాధించకపోవడంతో ఈ ఏడు ఆ కల హనుమాన్ జిమ్ జట్టుతో నెరవేరిందని చెప్పవచ్చు. హనుమాన్ జిమ్, సిసిసి జట్ల మధ్య రసవత్తరంగా జరిగిన తుది పోరులో హనుమాన్ జిమ్ జట్టు కెప్టెన్ జిమ్ లోవ నేతృత్వంలో జట్టు సభ్యులు అద్భుత ప్రదర్శన చూపించి, విజేతగా నిలిచి కప్ సాధించారు. ఈ సందర్భంగా గెలిచిన ఇరుజట్లకు నగదు బహుమతులతో పాటు షీల్డులను ఆర్గనైజర్లు సమర్పకుల చేత అందజేయించారు. ఈ టోర్నీకి నగదు బహుమతి సమర్పకులుగా చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, హేమంత్ దంపతులు, చింతపల్లి ఎంపీపీ కే అనూష దేవి, గోవింద్, మండి భూషణం, కంకిపాటి శేఖర్, దొండ నాగరాజు, సందెపూడి అభి స్వరూప్ నిలిచారని, అలాగే మొదటి, ద్వితీయ విజేతల ట్రోఫీలను గాలి జగన్, టీచర్ కేపీ రాజు సమర్పించారని నిర్వాహకులు తెలిపారు.

# విశాఖ మున్సిపల్ పట్టణ ప్రణాళికకి అవినీతి మరకలు!





GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Public Servants – M.A&U.D Department - Disciplinary action against Sri D.Amarnadh, the then Assistant City Planner (ACP) and Sri. S.Gopanna, Town Planning Supervisor (TPS), Zone-VI, Gajuwaka Zone, GVMC, Visakhapatnam - Allegations of irregularities in plan approval and misappropriation of GVMC fees – Recommendations of V&E Department - Common Disciplinary Proceedings under Rule-24 of Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 - Orders - Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (VIG.I) DEPARTMENT

G.O.RT.No. 234 Dated: 26-03-2025

Read:-

From the Director General, G.A. (V&E) Department, Vigilance Report No.79 (C.No.5512/V&E/D1/2022), dated.08.01.2025

-oOo-

ORDER:

Whereas, the Government Servants specified below are jointly concerned in a disciplinary case, while working in Zone-VI, Gajuwaka, GVMC, Visakhapatnam District:

1. Sri D.Amarnadh, the then Assistant City Planner (ACP), Zone-VI, Gajuwaka Zone, GVMC, Visakhapatnam.
2. Sri S.Gopanna, Town Planning Supervisor (TPS), Zone-VI, Gajuwaka Zone, GVMC, Visakhapatnam.

2. Now, therefore, in exercise of the powers conferred by sub rule (1) and (2) of Rule 24 of the Andhra Pradesh Civil Services (CCA) Rules, 1991, the disciplinary authority hereby directs:

i. That disciplinary action against all the said Government Servants shall be taken in common proceedings.

ii. That Government shall function as the Disciplinary Authority for the purpose of the common proceedings and shall be competent to impose the penalties specified in Rule 9 of APCS (CCA) Rules, 1991.

iii. That the procedure laid down in rule 20 of APCS (CCA) Rules, 1991, shall be followed in the said proceedings.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

S SURESH KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Charged Officers through the DTCP, A.P., Mangalagiri.
The DTCP, A.P., Mangalagiri.
Copy to:
The Commissioner, GVMC, Visakhapatnam.
Sf/Sc (E.No:2735850)

// FORWARDED BY ORDER//

SECTION OFFICER.

- జోన్ 6 ఫీజులు దుర్వినియోగంలో టిపిఎస్ గోపన్నపై క్రమశిక్షణ చర్యలేవి!
- విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సిఫార్సును బుట్ట దాఖలు చేసిన వైనం!
- అక్రమ వసూళ్లు పాల్పడిన టీపీఎస్ గోపన్నకు జోన్ 3 బాధ్యతలు!
- ముడుపులిస్తే ఎలాగైనా కట్టుకునేందుకు అవకాశం!
- అవినీతి ఉన్నతాధికారుల గుప్పెట్లో మున్సిపల్ జోన్లో!

**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 15 :** అవినీతి అధికారులతో పట్టణ ప్రణాళిక విభాగం పరువు మంటగలుస్తున్నది. కొందరు అక్రమార్కుల కారణంగా డిపార్ట్మెంట్ మొత్తం గ్రేటర్లో పలుచనవుతున్నది. తప్పుచేసిన వారిని తొలగించవలసిన ఉన్నతాధికారులే లంచాలు తీసుకొని, కొనసాగించే ఆనవాయితీ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతుంది. విశాఖపట్నం, జివిఎంసి, గాజువాక, జోన్–6, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టిపిఎస్) ఎస్.గోపన్నపై జివిఎంసి ఫీజుల దుర్వినియోగం మరియు ప్రణాళిక ఆమోదంలో అవకతవకలు ఆరోపణలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పబ్లిక్ సర్వెంట్స్ ఎం.ఎ %ఢ% యు.డి శాఖ, మరియు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఫార్సులు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (వర్గీకరణ, నియంత్రణ మరియు అప్పీల్) నియమాలు, 1991 లోని రూల్–24 ప్రకారం సాధారణ క్రమశిక్షణా చర్యలు జారీ చేయబడ్డాయి. అయినా గోపన్నపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు!

**విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సిఫార్సును బుట్ట దాఖలు చేసిన వైనం..**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %ఢ% అర్బన్ డెవలప్మెంట్ (వి ఐజి.ఐ) విభాగం జీవో.ఆర్.టి. నెం.234, డైరెక్టర్ జనరల్, జి.ఎ.(వి అండ్ ఈ) విభాగం నుండి, విజిలెన్స్ రిపోర్ట్ నెం.79 (సి.నెం.5512/వి అండ్ ఈ/డి1/2022), తేదీ.08.01.2025న ఆర్డర్ లో క్రింద పేర్కొన్న ప్రభుత్వ ఉద్యోగి విశాఖపట్నం జిల్లాలోని గాజువాక, జివిఎంసి, జోన్–6లో పనిచేస్తున్నప్పుడు, క్రమశిక్షణా కేసులో ఎస్ గోపన్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ (టి పి ఎస్)ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (సిసిఎ) నియమాలు, 1991లోని 24వ నిబంధనలోని ఉప నియమం (1) మరియు (2) ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ..జివిఎంసి ఫీజుల దుర్వినియోగం మరియు ప్రణాళిక ఆమోదంలో అవకతవకలు పాల్పడ్డాడని, క్రమశిక్షణా అధికారి నిర్దేశించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా ప్రభుత్వం క్రమశిక్షణా అధికారిగా పనిచేస్తుందని మరియు ఏపీసిఎస్ (సీసీఏ) నియమాలు, 1991లోని నియమం 9లో పేర్కొన్న జరిమానాలను విధించే అధికారం కలిగి ఉంటుంది. ఏపీసిఎస్ (సీసీఏ) నియమాలు, 1991లోని నియమం 20లో నిర్దేశించిన విధానాన్ని ఆ ప్రక్రియలో అనుసరించాలని, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆదేశం ప్రకారం మరియు వారి పేరుతో మంగళగిరి, ప్రభుత్వానికి ప్రధాన కార్యదర్శికి ఏపీ డిటిసిపి ఎస్ సురేష్ కుమార్, ఎస్ఎఫ్/ఎస్సీ (ఇ.నెం:2735850) ఆర్డర్ ను ఫార్వార్డ్ చేయబడింది. అయినా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఇచ్చిన ఆర్డర్ను పట్టించుకోకుండా బుట్ట దాఖలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి!

**టిపిఓ గోపన్నపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు నిర్లక్ష్యం..**

టిపిఓ గోపన్న మున్సిపల్ ఫీజులు దుర్వినియోగం, పట్టణ ప్రణాళిక విభాగంలో అవకతవకలకు పాల్పడ్డాడని, విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ ఎంక్వైరీలో ఇటీవల పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ శాఖలో వేళ్లూనుకున్న అవినీతి పర్వం మరోమారు చర్చనీయాంశమైంది. సాక్షాత్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోమని అమరావతి డిటిసిపికి, విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి ఆర్డర్ కాపీ పంపించినప్పటికీ దానిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని, ఈ వ్యవహారంలో టిపిఓ గోపన్నకు గతంలో విశాఖ మున్సిపల్ కార్పొరేషన్, టౌన్ ప్లానింగ్ విభాగంలో సీసీపీగా పనిచేసి, ప్రమోషన్తో డిటిసిపిగా అమరావతికి వెళ్లిన వ్యక్తి చుట్టమని, ఒకే కమ్యూనిటీ కావడంతో క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీనిపై జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టరే నిగ్గు తేల్చాలని పలువురు కోరుతున్నారు!

**అక్రమ వసూళ్లు పాల్పడిన టీపీఎస్ గోపన్నకు జోన్ 3 బాధ్యతలు..**

జోన్ 6, గాజువాకలో అక్రమ వసూళ్లు, మునిసిపల్ ఫీజులు దుర్వినియోగం టిపిఎస్ గోపన్నపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ క్రమశిక్షణ చర్యలు తీసుకోమని, ఆంధ్రప్రదేశ్, అమరావతి, మంగళగిరి డిటిసిపికి పంపిన వ్యక్తికి జోన్ 8లో టిపిఓగా పోస్టింగ్ ఇవ్వడమే కాకుండా అదనంగా జోన్ 3 టౌన్ ప్లానింగ్ విభాగానికి ఇన్చార్జిగా నియమించడం వెనుక రూ.లక్షలు ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ గోపన్నను డిమోట్ చేయమని, ఆర్డర్ పాస్ చేస్తే.. దానిని పక్కనపెట్టి టీపీఎస్ గా ప్రమోట్ చేయడమేమిటని జీవీఎంసీ ఉద్యోగులు ముక్కున వేలేసుకుంటున్నారు!

**ముడుపులిస్తే ఎలాగైనా కట్టుకునేందుకు అవకాశం..**


జోన్ 8, జీవీఎంసీ 89వ వార్డు గోపాలపట్నం ఎల్లపు వానిపాలెం, గణేష్ నగర్లో సర్వేనెం.130/20, 130/21లో.. బిఎ. నెం.1086/0470/బి/జెడ్8/వైఈఎం/2024, బిఎ.నెం.0472/బి/జెడ్8/వైఈఎం/2024గుతో స్టిల్త్, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లకు ఇండివిడ్యువల్ రెసిడెన్షియల్ నిర్మాణాలకి రెండు వేరు వేరు అనుమతులు తీసుకొని, ఒకే అపార్ట్మెంట్ గా నిర్మాణం చేస్తున్నాడు. బిల్డింగ్ పర్మిషన్కు వ్యతిరేకంగా నిర్మాణం జరుగుతుందని, బిల్డర్ ని పెన్ పవర్ విలేకర్ అడిగితే టిపిఎస్ గోపన్నను అడగమని చెబుతున్నాడని అంటే.. వెంటనే టిపిఎస్ గోపన్న లేచి, జోన్ 3 వెళ్లాలని, కుర్చీ నుండి లేచి బయటకు వెళ్లి, వెంటనే బిల్డర్కి ఫోన్ చేసి, కాన్ఫరెన్స్ కాల్ కలిపి ఆయనతో మాట్లాడించాడంటే ఇట్టే అర్థమవుతుంది. రెండు రెసిడెన్షియల్ నిర్మాణాల వెనుక గోపన్న ఉన్నారని, తెలుస్తోంది. ఈ రెండు బిల్డింగ్లు వేరువేరు అనుమతులతో ప్లాన్ తీసుకొని, ఒకే అపార్ట్మెంట్గా కట్టుకునేందుకు బిల్డర్తో కుమ్మక్కై భారీగానే వసూళ్లు చేశారని, అందుకే రెసిడెన్షియల్ బిల్డింగ్ కాస్త భారీ అపార్ట్మెంట్ మారిందని తెలుస్తుంది. ఈ నిర్మాణంపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు!

**అవినీతి ఉన్నతాధికారుల గుప్పెట్లో పట్టణ ప్రణాళిక సిబ్బంది..**

గ్రేటర్ పట్టణ ప్రణాళిక విభాగంలో సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ నుంచి బిల్డింగ్ ఇన్స్పెక్టర్, టిపిఎస్, టిపిఓ, ఏసిపి, సిసిపి వరకు అవినీతి, అక్రమాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్నవారే. జీవీఎంసీ 8 జోన్లోను బిల్డింగ్ల నుంచి భారీ వసూళ్లకు పాల్పడిన సిబ్బందిని, గుప్పెట్లో పెట్టుకొని, వారి నుంచి లక్షల రూపాయలు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. అందువలనే అక్రమ నిర్మాణాలు రోజురోజుకి భారీగా పెరుగుతున్నాయి. పేపర్లో వచ్చే ప్రతి అక్రమ నిర్మాణంలోను అధికారులే ప్రథమ భూమిక పోషిస్తున్నారు. వీళ్లను అరికట్టే నిజాయితీపరులైన అధికారులు గ్రేటర్లో లేకపోవడం దురదృష్టకరమని చెప్పాలి. ఇప్పటికైనా జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ గా బాధ్యతలు చేపడుతున్న జిల్లా కలెక్టర్ పత్రికల్లో వచ్చే.. శీర్షికలపై నిజా నిజాలను పరిశీలించి, బాధ్యులైన అధికారులపై చర్యలు చేపట్టాలని, గాజువాకలో అవకతవకలకు పాల్పడిన టిపిఎస్ గోపన్నపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఫార్సును పరిశీలించి, క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని, పలువురు కోరుకుంటున్నారు!

# పేదలకు అండగా సిఎం సహాయనిధి..





● గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి..

**కురుపాం /సాలూరు, పెన్ పవర్, జూన్ 15 :** ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుండి మంజూరైన రూ.3,62,917 విలువైన ఆరు చెక్కులను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఆదివారం సాలూరులో మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఇందులో భాగంగా మంజూరు అయిన మొత్తల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

సాలూరు పట్టణం 11వ వార్డ్ చిన్నహరిజనపేటకు చెందిన దివాకల తులసికి రూ.49,258,

పాచిపెంట మండలం మోసురుకు చెందిన బొట్టా గౌరీ శంకరరావుకు రూ 30,700

మెంటాడ మండలం బాడెవలసకు చెందిన నీలిరోతూ ప్రశాంత్ కు రూ .85,000

మక్కువ మండలం పనసభద్రకు చెందిన కోట శేషగిరిరావుకు రూ.1,00,317 సాలూరు పట్టణం 7వ వార్డ్ గాంధీనగర్ కు చెందిన చింత వాసుదేవారుకు రూ .47,642

సాలూరు పట్టణం 21వ వార్డ్ తెలగవీధికి చెందిన వానపల్లి రమణమ్మకు రూ .50,000

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

సిఎం ఆర్ ఎఫ్ ద్వారా ప్రజలకు సకాలంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా కృషి చేస్తుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి వ్యక్తికి మద్దతు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఆనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపన దినోత్సవం





**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 15:**గోపాలపట్నం నియోజకవర్గంలోని పశ్చిమ 91వ వార్డు లక్ష్మీనగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ స్థాపన 11 వ వార్షికోత్సవం సందర్భంగా ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బాబు జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ చైర్మన్ పి. ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ వార్డు నాయకులు సత్తిరాజు, జాలాద్రి విజయ, బాలసుబ్రమణ్యం, గాయత్రీ కన్స్ట్రక్షన్ అధినేత, జనసేన నాయకుడు నరేంద్ర పాల్గొన్నారు.

అలాగే ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ ఎలీషా, సీనియర్ నాయకులు కడితి సాధురావు, ఆళ్ల పైడిరాజు, గౌర్రెల నాయుడు, బంగారు తులసిరామ్, స్కూల్ హెచ్ఎం, స్థానిక అధ్యక్షులు చెంగల చిన్నారావు, ఐడి బాబు, ఏం. రమేష్ బాబు, పెట్ల వెంకటరమణ, సుహాసిని, రవీంద్ర యూత్ సభ్యులు, గ్రామ సంఘం నాయకులు తదితరులు హాజరయ్యారు.

అనంతరం ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్‌ను స్పార్ హాస్పిటల్ నిర్వహించగా, హాస్పిటల్ ఎండి సత్యనందన్, మధు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కమిటీ తరపున ఆదినారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలు

● 32 మందితో పోటీల కోసం అనకాపల్లి జిల్లా నుంచి ఎన్టీఆర్ జిల్లాకు బయలుదేరిన బృందం



**పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 15:**ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లిలో యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నాయి. డాన్ బోస్కో హై స్కూల్ వేదికగా జరగనున్న ఈ పోటీల్లో సోలో యోగా, గ్రూప్ యోగా, చిత్రలేఖనం, పాటల పఠనం, పోస్టర్ డిజైన్, వ్యాసరచన తదితర విభాగాల్లో స్పర్థలు జరుగనున్నాయి.

జూనియర్స్, యంగ్, సీనియర్స్ కేటగిరీల్లో జరిగే ఈ పోటీల్లో అనకాపల్లి జిల్లా నుంచి 32 మంది సభ్యులతో కూడిన బృందం పాల్గొనుతోంది. ఇందులో బాలురు 5, మహిళలు 23, అధికారిక ప్రతినిధులు నలుగురు ఉన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా క్రీడాశాఖ అధికారి ఎల్. వెంకటరమణ బృంద సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చుతూ జిల్లాకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

ఈ పోటీల్లో విజేతలు ఈ నెల 20న విశాఖపట్నంలో నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు.

## యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీలకు బయల్దేరినజిల్లా విజేతలు...

- ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు గుర్తింపుతీసుకురావాలి .
- డిఆర్ఓ హేమలత...




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూన్15:** యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా విజేతలకు ఏర్పాటు చేసిన బస్సు ఆదివారం కలెక్టరేట్ నుండి బయల్దేరింది. కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత పర్యవేక్షణ చేశారు. కార్యక్రమానికి నియమించిన అధికారులు,సిబ్బందికి అక్కడ తగు సూచనలు చేశారు.జిల్లా విజేతలు,కేర్ టేకర్స్, సిబ్బందికి మౌలిక సదుపాయాల ఏర్పాట్లుపై అడిగి తెలుసుకున్నారు.ఫస్ట్ ఎయిడ్ కిట్,వైద్య సిబ్బందిని బస్సులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన యోగాంధ్ర పోటీల్లో విజేతలను 16,17 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎన్టీఆర్ జిల్లాకు పంపించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొని తిరిగి గమ్యస్థానానికి చేరుకునే వరకు వీరికి తగు నిర్దేశం చేస్తూ,అన్ని రకాలుగా సహకారం అందించేందుకు కార్యక్రమానికి నోడల్ అధికారిగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ కృష్ణవేణి,లైజన్ ఆఫీసర్ గా డా రఘు,యోగా మాస్టర్ మోహన్ గంటాయత్, రెవెన్యూ,వైద్య,పోలీస్,స్కూల్ పిడి సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుతూ అందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. యోగాంధ్ర జిల్లా కన్వీనర్ డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ జిల్లా నుండి 32 మంది విజేతలు రాష్ట్రస్థాయిలో పాల్గొంటున్నారని,సోలో,గ్రూప్ యోగా ఆసనాలు,సాంగ్,క్విజ్,పెయింటింగ్,స్కిట్,ఎస్సే,పోస్టర్,షార్ట్ ఫిల్మ్ ఇలా 11 కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందినవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ-ఆర్బీఎస్కె డాక్టర్ టి. జగన్మోహనరావు,ఎఓ సిహెచ్. రాధాకృష్ణ,డిటి పి.లక్ష్మీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా మార్గం




● అనకాపల్లిలో సెలబ్రిటీ యోగా ప్రదర్శన





**పెన్ పవర్, అనకాపల్లి, జూన్ 15:**యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దానిని రోజువారీ జీవన శైలిలో భాగం చేసుకోవాలంటూ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి. రమణ సూచించారు.

'యోగాంధ్ర%-%2025' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో సెలబ్రిటీ యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏషియన్ బ్రాంజ్ మెడలిస్ట్ బాక్సర్ కుసుమతో పాటు ఇతర ప్రముఖులు, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు. యోగా గురువు మంగయ్య, శిక్షకులు జ్యోతి, లక్ష్మిలు ఆధ్వర్యంలో బ్రీతింగ్ టెక్నిక్స్, యోగాసనాల ప్రాధాన్యతను వివరించారు.

యోగా అభ్యాసం వల్ల మానసిక ప్రశాంతత, శారీరక సౌఖ్యం కలుగుతాయని, దీన్ని ఆచరించడం ద్వారా మనిషి పూర్తి ఆరోగ్యవంతంగా, చురుకుగా, సమర్థవంతంగా జీవించవచ్చని ఎస్.వి. రమణ పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో సహాయ సమాచార ఇంజనీర్ బాలాజీ, జూనియర్ సహాయకులు పీ.డి.ఎస్.ఎన్. మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

## విత్తన బంతులతో పచ్చని వనాల సృష్టి



● పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం: డాక్టర్ ఎస్.పి.బి. రంగాచార్యులు





**పెన్ పవర్, విశాఖ ఉత్తరం జూన్ 15:**విత్తన బంతుల వినియోగం ద్వారా పచ్చని వనాలు పెరిగే అవకాశముందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉందని విశాఖ మహానగర పర్యావరణ సంయోజకులు డాక్టర్ ఎస్.పి.బి. రంగాచార్యులు పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం సీతమ్మధార కొండపై పర్యావరణ సంరక్షణ గతివిధి, వనమాలి, సిటిజి, ప్లాంట్ ఎ హోప్, జెడి ఫౌండేషన్, రోటరీ, ఐఐఎం, ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ సొసైటీ, గ్రీన్ క్లైమేట్ టీం వంటి వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో విత్తన బంతులు చల్లే కార్యక్రమం నిర్వహించారు.


ఈ సందర్భంగా డాక్టర్ రంగాచార్యులు మాట్లాడుతూ, శీతోష్ణస్థితి పెరుగుదల వంటి ప్రకృతి విపత్తులను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ భుజించిన పండ్ల విత్తనాలను సేకరించి, అవి ఆరిన తర్వాత పేడ మట్టి, బూడిద కలిపి విత్తన బంతులు తయారు చేయాలని సూచించారు. వర్షాకాలంలో ఈ బంతులను కొండలు, నదీ తీరాలు, చెరువు గట్టలపై వేయడం వల్ల మొక్కలు మొలిసి వనాలుగా రూపాంతరం చెందుతాయని వివరించారు.

19 నగరాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ సేవలందిస్తున్నదని తెలిపారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు, లెక్చరర్లు, సమాజ సేవకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పచ్చని భూమికి పునాది వేసే ఈ తరానికి పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

## అటవీ భూములు ఆక్రమించుకుంటే చర్యలు- డీఎఫ్ఓ వైవీ నరసింహారావు

**చింతపల్లిపెన్ పవర్ జూన్ 15:-**అటవీ భూములు ఆక్రమించుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని చింతపల్లి డివిజనల్ ఫారెస్ట్ అధికారి వైవీ నరసింహారావు హెచ్చరించారు. ఆదివారం డీఎఫ్ఓ ఆదేశాలతో అటవీశాఖ ఉద్యోగులు చిలకలమామిడి గ్రామంలో పది మంది గిరిజనులకు నోటీసులు అందజేశారు. ఈసం దర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ అటవీహక్కుల చట్టం ప్రకారం డివిజన్ పరిధిలో 98ఎకరాల భూములను గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈభూములను గిరిజనులు వృక్ష సంపదకు హాని కలగకుండగా వ్యవసాయం చేసుకోవాలన్నారు. అటవీశాఖ పరిధిలోనున్న భూములను ఆక్రమించుకుంటే చర్యలు తప్పవన్నారు. చింతపల్లి పంచాయతీ సౌత్ బీట్ పరిధి చిలకడమామిడి గ్రామంలో కొంత భూమిని గిరిజనులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దీంతో ముందుగా హెచ్చరిక నోటీలు జారీ చేశామన్నారు. నిబంధనలు అతిక్రమించి భూములను ఆక్రమించుకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది మండి భూషణం, డి.పుష్ప పాల్గొన్నారు.



## గాజువాకలో రోడ్డు ప్రమాదం

● ఆటో డ్రైవర్ మృతి

● పంతులు గారి మేడ వద్ద జరిగిన సెల్ఫ్ ఆక్సిడెంట్






**పెన్ పవర్, గాజువాక, జూన్ 15:**విశాఖపట్నం గాజువాక పంతులు గారి మేడ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతిచెందాడు. అతని డ్రైవింగ్ సమయంలో ఆటో నియంత్రణ తప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది.

ఈ సెల్ఫ్ ఆక్సిడెంట్‌లో అక్కడికక్కడే డ్రైవర్ మృతి మృతుడి వివరాలు తెలుసుకునే ప్రయత్నంలో గాజువాక పోలీసులు ఉన్నారు.

ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నెలకొల్పింది.

## మహిళా పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించాలి..

ఏపి ఎస్టీ కమీషన్ చైర్మన్ డా: డి.వి. జి. శంకరరావు..





**కురుపాం/ సాలూరు ,పెన్ పవర్, జూన్ :15**

సాలూరు లో లేఖ్య ఎంటర్ప్రైజ్ పసుపు ప్రాసెసింగ్ యూనిట్ అధినేత అల్లాడి సునీత కు ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త గా ఫాఫ్సీ అవార్డ్ వచ్చిన సందర్భంగా ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు ఆమెను అభినందించారు.గిరిజన ప్రాంతాల్లో స్థానిక వనరుల్ని పూర్తిగా వినియోగించుకునేలా పరిశ్రమల స్థాపన జరగాలని, ప్రభుత్వం అన్ని విధాలా సహకరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో పసుపు ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించి,ఒడిదుడుకులు ఎదుర్కొని విజయవంతంగా పరిశ్రమ నడుపుతున్న సునీత గారిని అభినందించి,ఆ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని ఆరా తీశారు.ఈ యూనిట్ సిబ్బంది,కార్మికుల్లో ఏభై శాతం మంది గిరిజన మహిళలు ఉన్నట్లు తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు.ఆమె విజయం చాలా మందికి స్ఫూర్తి కలిగిస్తుందని,గ్రామీణ

ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ప్రతీ మహిళా చైతన్యం వంతం కావాలని,అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు.ఆయన తో బాటు,వారి శ్రీమతి స్వర్ణలత సునీత గారిని అభినందించారు

# పాలస్తీనా సంఘీభావ సభను విజయవంతం చేయండి

- జూన్ 17న రాష్ట్రవ్యాప్తంగా వామపక్షాల నిరసన కార్యక్రమాలు




**పెన్ పవర్, విశాఖ దక్షిణం జూన్ 15:**పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తోన్న అమానుష యుద్ధాన్ని, మానవ హననాన్ని తీవ్రంగా ఖండిస్తూ జూన్ 17న రాష్ట్రవ్యాప్తంగా 'పాలస్తీనా సంఘీభావ దినం'గా పాటించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి.
ఈ మేరకు విశాఖ జిల్లా కేంద్రంగా అదే రోజున ఉదయం 10 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల గురజాడ విగ్రహం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు బహిరంగ ప్రదర్శన అనంతరం నిరసన సభ నిర్వహించనున్నారు. ప్రజలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరుతున్నారు. ఈ నిర్ణయం సీఐటీయూ జిల్లా కార్యాలయం, జగదాంబలో జరిగిన వామపక్ష పార్టీల జిల్లా స్థాయి సమావేశంలో తీసుకున్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. రహమాన్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపోరాట కార్యదర్శి కె. దేవసహాయం, బి. పద్మ, ఎం. మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పాలస్తీనా ప్రజల హక్కులను తొలగించాలనే కుట్రతో ఇజ్రాయిల్ మానవత్వ విరుద్ధ దాడులకు పాల్పడుతున్నదని, మహిళలు, చిన్నారులతో సహా వేలాదిమంది నిర్దాక్షిణ్యంగా హతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థ శిబిరాలపై కూడా దాడులు జరుగుతున్నాయనదీ తెలిపారు.
ఈ మానవ మేధోద్రవాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ, ఇజ్రాయిల్ %–% పాలస్తీనా రెండు దేశాల స్వతంత్రతను గుర్తించడమే సమస్యకు శాశ్వత పరిష్కారమని అభిప్రాయపడ్డారు.
అలాగే, స్వాతంత్ర్యం అనంతరం భారత దేశాంగ విధానం ఆలీన తత్వానికి కట్టుబడి పాలస్తీనాకు అండగా నిలిచిన నేపథ్యంలో, నేడు మోడీ ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి అనుకూలంగా భారత్ వైఖరిని మలుస్తున్నదని, ఇది దేశ ప్రయోజనాలకు విఘాతకరమని స్పష్టం చేశారు. పాలస్తీనా సంక్షోభంపై కేంద్రం తగిన వైఖరిని అవలంబించాలని డిమాండ్ చేశారు.

# వృద్ధుల పట్ల బాధ్యతగా మెలగాలి..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జూన్15:**వృద్ధులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగమని, వారు తమ జీవిత అనుభవాల ద్వారా యువతరానికి మార్గనిర్దేశం చేసిన అనుభవం కలిగిన వ్యక్తులని వారి పట్ల బాధ్యత, మానవత్వం కలిగిన ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో జడ్జి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వృద్ధుల ప్రాముఖ్యతను, అనుభవంను గుర్తించి వారిని గౌరవించాలన్నారు. వృద్ధులు మనకు మార్గదర్శకులని, వారిని గౌరవించడం, సంరక్షించడం మన బాధ్యతని తెలిపారు.
వృద్ధులు వారి హక్కులను తెలుసుకోవాలని సూచించారు.
తగినంత ఆహారం, ఆశ్రయం, దుస్తులు, వైద్య సంరక్షణతో సహా మంచి జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉందన్నారు. సామాజిక భద్రత, రక్షణ, వివక్షత నుండి విముక్తి పొందే హక్కుందని పేర్కొన్నారు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే హక్కుని చట్టం కల్పించిందని వివరించారు. దశాబ్దాల అనుభవంతో వారు మనకు ఎంతో నేర్పించారని, వారు మన నుండి అభిమానం, ప్రేమను మాత్రమే కోరుకుంటారని, వృద్ధులు సమాజానికి ఎంతో విలువైన ఆస్తిని జడ్జి అన్నారు. వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు.
వృద్ధులను ఇంట్లో ఒంటరిగా వదిలేయకుండా, వారితో ఎక్కువ సమయం గడపాలన్నారు. అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.సౌమ్య జోస్పిన్, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు, ప్రభుత్వ లాయర్ బి. సత్యనారాయణ, ఉల్లిభద్ర సర్పంచ్ ఎస్. దివ్య లక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ యం. తవిటి నాయుడు, గరుగుబిల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జన్ జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకల్లో హాజరైన అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం.





**హుకుంపేట.పెన్ పవర్ జూన్–15,** హుకుంపేట మండలం కొంతిలి గ్రామపంచాయతీ కొంతిలి గ్రామంలో జరిగిన జన్ జాతీయ గౌరవ్ వర్ష్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే. మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ద్వారా అందే ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేయాలని అయన ప్రజా ప్రతినిధులకు అధికారులకు. సూచించారు. గిరిజన ప్రజలకు అక్షరాస్యత లేకపోవడం వలన ఎక్కువమంది వారికి అందే సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని వాటిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం పథకం చాలా మందికి అర్హత ఉన్న అందకపోవటానికి కారణం ప్రభుత్వ అధికారుల యొక్క నిర్లక్ష్యమని అన్నారు. ఉదాహరణకు ఒక వ్యక్తికి ఎటువంటి భూమి లేకపోయినా ప్రభుత్వ రికార్డులలో దాదాపు 10 ఎకరాలు పైబడి ఉన్నందున తద్వారా తల్లికి వందనం వర్తించదని ప్రభుత్వం తిరస్కరించిందని. అలాగే ఆధార్ కార్డుకు బ్యాంకు లింకు లేకపోవడం వల్ల కూడా తిరస్కరణ. చేసిందని గుర్తు చేస్తూ ఇలాంటి పరిస్థితులను గుర్తించి సమస్య పరిష్కారం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని అయన అధికారులను సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో కొంతిలి గ్రామ పంచాయతీ సర్పంచ్ రేగం రమేష్. హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ. మరియు అరకు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రేగం శివరామకృష్ణ.మరియు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మన్ గృహ నిర్మాణం బిల్లులు చెల్లించండి.

- బిల్లులు జాప్యంతో నిలిచిపోయిన లబ్ధిదారుల నిర్మాణా పనులు.
- ఆదివాసీ గిరిజన సంఘం.



**అరకులోయ పెన్ పవర్ 15:**ప్రధానమంత్రి జన్మన్ గృహ నిర్మాణం బిల్లులు చెల్లించాలని, గృహ నిర్మాణం బిల్లులు జాప్యంతో నిలిచిపోయిన లబ్ధిదారుల నిర్మాణా పనులనీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారనీ అరకులోయ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆదివారం ఒక పత్రిక ప్రకటన ఆగ్రహం వ్యక్తం చేశారు.సుంకర మెట్ట పంచాయతీ సంఘం వలస దాబుగుడ గంగగుడి గ్రామాల్లో పర్యటించి జన్మాన్ లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ పంచాయతీలో పీఎం జన్మాన్ లబ్ధిదారుల లింటెల్ లెవెల్ వరకు నిర్మించి నెలలు గడుస్తున్న లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బులు జమ కాక పోవడంతో ఇల్లు ఎలా నిర్మాణం పూర్తి చేయాలో అని తీవ్ర ఆందోళన పడుతున్నారు. ప్రభుత్వం ఒక వైపు 2026 మార్చి కళ్ల ఇల్లు పూర్తి చేయాలని గడువు విధిస్తూందనీ, నిర్మించుకొన్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకపోతే ఎలా నిర్మించుకోగలరని, .ఇల్లు నిర్మించుకొన్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని ఒక్క మాట కేంద్ర ప్రభుత్వనికి అడగలేక పోతున్నారనీ.బిల్లులు చెల్లించక పోవడంతో ఎక్కడ చుసిన మొండి గోడలు దర్శనం ఇస్తున్నాయి. నిలిసి పోయిన పీఎం జన్మాన్ ఇళ్లను బిల్లులు చెల్లించి ఇల్లు నిర్మాణానికి సహకారం అందిచగలరని లేకపోతే లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తామని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# జిల్లా విద్యా శాఖలో వింత పోకడలు...!

- ఇష్టారాజ్యంగా ఉత్తర్వులు జారీ...!?
- జిల్లా విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టి సారించాలి...!
- అడ్డగోలు నియామకాలపై దర్యాప్తు జరపాలి
- సీనియర్లు, అర్హులకు ఇన్చార్జి డి ఈ ఓ గా నియమించాలి..
- షైనింగ్ స్టార్స్ చెక్కులు చెల్లుబాటు అయ్యేలా చూడాలి
- రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించరాదు..
- ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ ఎస్ జి టి పై అంత మమకారమెందుకు
- జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ పక్కదారి పడుతోందన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్,జూన్ –15:** పార్వతీపురం మన్యం జిల్లా విద్య వింత పోకడలకు నెలవైందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, నియోజకవర్గ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ పక్కదారి పడుతోందన్నారు. కంచే చేను మేసే విధంగా ఉన్నతాధికారులు తమ ఇష్టారాజ్యంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి అన్నారు. దానికి ఉదాహరణగా జిల్లా విద్యాశాఖ ఎదుర్కొంటున్న ఆరోపణలను చెప్పుకోవచ్చు అన్నారు. పది, ఇంటర్ ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించిన పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ విద్యాశాఖ అధికారి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కూడా జిల్లాను చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా విద్యాశాఖ ఎదుర్కొంటున్న పలు ఆరోపణలను గుర్తు చేశారు. జిల్లా విద్యాశాఖలో గతంలో జరిగిన కేజీబీవీ నియామకాలపై అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. అనంతరం సీనియర్లను, అర్హులైన వారిని పక్కనపెట్టి ఒక ఎంఈఓ ను ఇన్చార్జి డిఈఓ గా నియమించడం సరికాదని పత్రికలు, జిల్లాలోని పలువురు ఎండగడుతున్నప్పటికీ పాలకుల్లో, ఉన్నతాధికారుల్లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. అంతేకాకుండా ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పది, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన షైనింగ్ స్టార్స్ కి ఇచ్చే చెక్కులు చెల్లుబాటు కాకపోవటం అత్యంత అవమానకరమన్నారు. చెక్కులపై తేదీలు లేకపోవడం, ఉన్న సంతకాలు చెల్లకపోవడం, ఖాతాల్లో నిల్వ లేకపోవడం, ఎంఈఓ సంతకాలు చేయటం, ఇన్చార్జి డి ఈ ఓ కి అర్హత లేకపోవడం తదితర కారణాలు వలన చెక్కులు చెల్లుబాటు కాలేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చేసిన తప్పులు సరిదిద్దుకునేందుకు చెక్కులు మళ్లీ తీసుకోవడం, ఇన్చార్జి డిఈఓ కి ఎఫ్ఎసి ఇవ్వటం ఇవన్నీ చూస్తుంటే జిల్లా విద్యాశాఖ పరిపాలన ఎటువైపు వెళుతుందోని ప్రశ్నించారు. ఈ విషయం పత్రికలు సైతం గగ్గోలు పెడుతున్నప్పటికీ ఉన్నతాధికారులు, పాలకులు చేసిన పొరపాట్లను సరిదిద్దుకోకపోవడం చూస్తుంటే జిల్లాలో రాజ్యాంగబద్ధ పాలన జరగటంలేదని అనిపిస్తోందన్నారు. ఇదిలా ఉండగా గతంలో ఐటిడీఏలో సస్పెన్షన్ కు గురైన ఓ ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పై డి ఈ ఓ కార్యాలయానికి తీసుకురావడం, ఆయనపై పలు ఆరోపణలు రావటం, వాటిని చూసి తిరిగి పంపించడం, మళ్లీ డీఈఓ కార్యాలయానికి రప్పించడం చూస్తుంటే అతనిపై ఎందుకు అంత మమకారమని ప్రశ్నించారు. ప్రజా సంఘాలు, పత్రికలు అతనిపై పలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఉన్నత అధికారులు పాలకులు ఎందుకు అతనిపై అంతా మమకారం చూపిస్తున్నారు అర్థం కావటం లేదన్నారు. తప్పు మీద తప్పు చేస్తూ జిల్లా విద్యాశాఖను అప్రతిష్ట పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ పై వచ్చే వ్యక్తి ఇష్టరాజ్యం సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఉద్యోగ కార్యాలయంలో వర్గాలు సైతం ఏర్పడినట్లు బయట చర్చ జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను సైతం బయటికి పంపించి యత్నంలో ఓవర్గం ఉన్నట్లు సమాచారం అన్నారు. ఈ మేరకు కొంతమంది ఉద్యోగులను మందలించాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఫైలు పంపించినట్లు చర్చ జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల బదిలీల్లో భాగంగా ఓ మండలానికి ఎంఈఓగా వచ్చిన ఓ పాఠశాల హెడ్మాస్టర్లను తిరిగి యథాస్థానానికి కొంతమంది పంపించి తన పబ్బం గడుపుకునేందుకు చూస్తున్నారని, తమకు బాకాలూది ఒకే వ్యక్తికి రెండు మండలాలు అప్పగించేందుకన్న విషయం కూడా బయట చర్చ జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖలో ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ పై దృష్టి సారించి, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆరోపణలు ఎదుర్కొంటున్న నియామకాలు, ఇన్చార్జి డిఈఓ గా ఉన్న ఏడిని కాదని, జూనియర్ ఎంఈఓ ను ఇన్చార్జ్ డిఇఓ నియామకం, ఎఫ్ ఎ సి ఇవ్వటం, ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ తదితర వాటిపై తగు దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో నేటి నుంచి చేపల వేట పునఃప్రారంభం

- తీర ప్రాంతాల్లో మత్స్యకారుల హర్షాతిరేకం..
- గంగమ్మకు పూజలతో వేట ప్రారంభం



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 15:**రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులకు ఎంతో ప్రాధాన్యమైన చేపల వేట ఆదివారం నుంచి తిరిగి ప్రారంభమైంది. గడిచిన రెండు నెలలుగా చేపల జనన, వృద్ధి కోసం విధించిన సముద్ర వేట నిషేధం ముగియడంతో, తీర ప్రాంతాలు మళ్లీ మత్స్యకారుల శబ్దాలతో, వేటకు సిద్ధమైన పడవలతో జోష్ మీద కనిపిస్తున్నాయి.
తీర ప్రాంతాలన్నీ మళ్లీ సందడిగా మారాయి. మత్స్యకారులు తమ పడవలను రంగరించుకొని, వలలను సిద్ధం చేసుకొని సముద్రంలోకి వెళ్ళేందుకు సన్నద్ధమయ్యారు. వేట ప్రారంభానికి ముందు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. అదే విధంగా ఈసారి కూడా మత్స్యకారులు గంగమ్మను పూజించి భద్రతతో పాటు మంచి వేట కోసం ప్రార్థనలు చేశారు.
ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సముద్ర జీవుల సంరక్షణకు ప్రభుత్వం చేపల వేటపై తాత్కాలిక నిషేధాన్ని విధించడం అనేది సాధారణ చర్య. సముద్ర జీవ వనరుల పెంపొందన కోసం మే – జూన్ మధ్యకాలంలో వేట ఆపివేస్తారు.
ఇప్పుడు నిషేధం ముగియడంతో మత్స్యకారులు ఉపాధిని తిరిగి ప్రారంభించేందుకు ఉత్సాహంగా సిద్ధమయ్యారు. మత్స్యకార బస్తీల్లో పండుగ వాతావరణం నెలకొంది. తమ జీవనాధారమైన వేట మళ్లీ ప్రారంభమైనందుకు మత్స్యకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
రానున్న రోజుల్లో మార్కెట్‌లో చేపల సరఫరా పెరిగే అవకాశం ఉన్నదని, ధరలు కొంత స్థిరమవుతాయని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం.. భార్యాభర్తలు మృతి









**గాజువాక షీలానగర్ వద్ద కంటైనర్ ఢీకొనడంతో ఘటన**

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్, గాజువాక/విశాఖపట్నం జూన్ 15:**
విశాఖపట్నం గాజువాకలోని షీలానగర్ మారుతి సర్కిల్ వద్ద ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జొన్నాడ సాయి, జొన్నాడ శాలిని దంపతులను వెనుక నుంచి వచ్చిన కంటైనర్ వాహనం వేగంగా ఢీకొట్టింది.
ఈ ఘటనలో అక్కడికక్కడే వారు తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతులు శ్రీహరిపురానికి చెందినవారని గుర్తించారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే గాజువాక పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కంటైనర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మరింత విచారణ జరుపుతున్నారు.
ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# నిరుద్యోగులకు హామీ ఇచ్చినట్టే భృతి ఇవ్వాలి: ఏ.ఐ.వై.ఎఫ్ డిమాండ్

**జూన్ 15 నుంచి జూలై 13 వరకు దరఖాస్తుల సేకరణ, జూలై 14న కలెక్టర్‌కు వినతి**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూన్ 15:**ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతి చెల్లించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ.ఐ.వై.ఎఫ్) డిమాండ్ చేసింది.
ఈ మేరకు విశాఖపట్నం జిల్లా అల్లిపురంలో ఉన్న సిపిఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశానికి వై. రాంబాబు అధ్యక్షత వహించగా, జిల్లా నిర్మాణ బాధ్యులు పి. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై భవిష్య కార్యాచరణకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెంగువ అచ్యుతరావు మాట్లాడుతూ, 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ నిరుద్యోగుల విషయంలో చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదని, ఇప్పుడు మరోసారి అధికారంలోకి వచ్చినా అదే నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. ఏడాది కాలంగా ప్రభుత్వ విధానాల్లో నిరుద్యోగ భృతి అంశం కనిపించడం లేదని అన్నారు.
జూన్ 15 నుంచి జూలై 13 వరకు జిల్లాలోని నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు సేకరించి, జులై 14న వాటిని కలెక్టర్‌కు వినవించనున్నట్టు అచ్యుతరావు ప్రకటించారు. అవసరమైతే నిరుద్యోగులను సమీకరించి భారీ స్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కె. సందీప్, ఉపాధ్యక్షులు యు. నాగరాజు, కార్యవర్గ సభ్యులు శివ, ఎన్. మధు, రెడ్డి రావి, అశోక్, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ.

● అరకు ఎమ్మెల్యే మాత్యలింగం.



**అరకులోయ పెన్ పవర్ 15:** ఆంధ్ర రాష్ట్రంలో 5 కోట్ల మందికి చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, ప్రజలకు నిజం తెలియాలని చంద్రబాబు వెన్నుపోటు పుస్తకావిష్కరణ చేస్తున్నామని అరకు ఎమ్మెల్యే మాత్యలింగం ఆదివారం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై జగన్ అంటే నమ్మకం%-%చంద్రబాబు అంటే మోసం' పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పుస్తకాన్ని రూపొందించిందనీ ఆయన తెలిపారు. అరకు నియోజకవర్గం శాసనసభ్యుడు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో అరకులోయ మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు (సోమవారం 16 జూన్ 2025) ఉదయం 10:00 గంటలకు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరుగునుందనీ వారు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. వైసీపీ జడ్పిటిసిలు,ఎంపీపీలు ర్పంచులు,ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావలని వారు విజ్ఞప్తి చేశారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం






**గాజువాక: పెన్ పవర్,జూన్ 15** జివియంసి 85 వ వార్డు పరిధి, ఫార్మా సిటీ కాలనీ, లేమర్తి జెడ్పీ హైస్కూల్ లో ఆదివార%శీ% ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు తెలుగుదేశం పార్టీ 85 వ వార్డు టిడిపి కమిటీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు..

కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యుడు , 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశే%శీ%ద్ర రావు , కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ కలిసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొ%శీ%ప వెంకట రావు, వైస్ చైర్మన్ సింగంపల్లి అర్జున, ట్రస్ట్ సభ్యులు సింగంపల్లి రామారావు, లెక్కల సత్యనారాయణ మాస్టార్ , వాలంటీర్ దేవ హర్షిణి , వార్డు సెక్రటరీ విందుల రాజు, మాజీ సర్పంచ్ చిమిటి అర్జున, డొక్క రమేష్ , కర్రి తలుపుల నాయుడు, పెదపాటి శివ రామకృష్ణ కర్రి అప్పలరాజు, జంప అప్పారావు,ఎదూరి కుమార్, పెయ్యిల నరసింగరావు, మూర్తి పాల్గొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిర%శీ% లో 135 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు , ఐ డ్రాప్స్ అందించారు

అలాగే 42 మంది రోగులను కంటి ఆపరేషన్స్ కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్ లో ఆపరేషన్ నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు డా. దుర్గా భవాని , కాంప్ మేనేజర్ అరుణ్ కుమార్, వైద్య సిబ్బంది మరియు యూత్ పాల్గొన్నారు.

# డీసీఎంఎస్ చైర్మన్ కోట్నీ బాలాజీకి ఎంపీ సీఎం రమేష్ శుభాకాంక్షలు





**అనకాపల్లి, పెన్ పవర్ జూన్ 15 :**
ఉమ్మడి విశాఖ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ( డీసీఎంఎస్) కొత్త చైర్మన్‌గా కోట్నీ బాలాజీ ప్రమాణ స్వీకరించిన సందర్భంగా, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. పెంటకోట కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ రమేష్, "డీసీఎంఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి. రైతుల హక్కుల కోసం పనిచేసే నూతన చైర్మన్ బాలాజీకి అభినందనలు. సహకార రంగాన్ని బలోపేతం చేయడంలో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు.

విద్యార్థి దశ నుంచే తెలుగుదేశం పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్న బాలాజీకి పార్టీ అధిష్టానం విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి తెలుగుదేశం నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాన దాతల దినోత్సవం



**గాజువాక :పెన్ పవర్,జూన్ 15**
వరల్డ్ బ్లడ్ డోనర్స్ సందర్భంగా సంజీవిని బ్లడ్ క్యాంపు వారి ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆపదలో ఉన్నవారికి రక్తం కావాలి అని అడిగిన వెంటనే రక్తం అందించిన సోదరుడు 82 సార్లు తన రక్తాన్ని దానం చేసిన రక్త దాత నమ్మి సతీష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన 75 వార్డు అధ్యక్షుడు గాజువాక మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కోన చిన్న అప్పారావు స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి దేవర ఆనంద్ వియ్యపు నరేష్ పిట్ట అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనపై 'మోసం' పుస్తకం ఆవిష్కరణ

జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం : కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పుస్తకాన్ని విడుదల చేసిన వైఎస్సార్ సీపీ నేతలు





**పెన్ పవర్, విశాఖపట్నం – జూన్ 15:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో తీవ్ర వైఫల్యాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం' అనే పుస్తకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు విడుదల చేశారు.

ఆదివారం (జూన్ 15) విశాఖపట్నంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కీలక నేతలు పాల్గొన్నారు.

ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్లా బాబురావు, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, పి.ఎ.సి సభ్యులు, సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, డిప్యూటీ మేయర్ కోటమూరి సతీష్, రాష్ట్ర నేతలు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.


ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ఒకటే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు కళ్లారా చూసే విధంగా మోసపూరిత పాలన సాగింది. ఎన్నికల హామీలు అమలు కాలేదు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతులకు నష్టపరిహారం, మహిళలకు భద్రత వంటి అంశాల్లో పూర్తిగా వైఫల్యం కన్పిస్తోంది" అని విమర్శించారు. కూటమి పాలన అబద్దాలపై ఆధారపడి ఉందని, నిజాలు చెప్పే ఈ పుస్తకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి అవగాహన కల్పించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో

పార్టీ పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ అధ్యక్షులు పెర్ల విజయచంద్ర, నాయకులు పి.వి.ఎస్.ఎన్. రాజు (ఉడా రవి), రొంగాలి జగన్నాధం, గోలగని శ్రీనివాస్, జహీర్ ఆహ్మద్, నడింపల్లి కృష్ణంరాజు, రవి రాజు, బాణాల శ్రీనివాసరావు, చెన్నా జానాకి రామ్, ప్రధాన కార్యదర్శి అల్లు శంకర్ రావు, ద్రోణం రాజు శ్రీ వత్సవ, కటారి అనిల్ కుమార్ రాజు, అనుబంధ నాయకులు పెడాడ రమణి కుమారి, బర్కత్ అలీ, పులగం కొండ రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వరరావు, దేవరకొండ మార్కండేయులు, కార్పొరేటర్లు కరజాడ శశికళ, బిపిఎన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి కిరణ్, కాళిదాస్ రెడ్డి, అల్లంపల్లి రాజబాబు, కిరణ్ రాజు, పల్లా దుర్గారావు, డా. మంచా నాగ మల్లీశ్వరి, కొణతాల రేవతి రావు, జీలకర్ర నాగేంద్ర, పద్మ శేఖర్, నీలి రవి, బెమ్మాలం పద్మావతి, శ్రీదేవి వర్మ, శ్రీనివాస్ గౌడ్, కొట్యడ సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ వేడుకలకు ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ వేదిక కానుందా!



● గోల్ఫ్ క్లబ్ గ్రౌండ్ ప్రాంతాన్ని పరిశీలించిన జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 15:** ఈనెల 21న నిర్వహించబోయే యోగ దినోత్సవ వేడుకలకు 13వ వార్డు మూడసర్లోవ రిజర్వాయర్ సమీపంలో గల ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ గ్రౌండ్ ప్రాంతాన్ని జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి.ఎ యం అండ్ హెచ్ ఓ డాక్టర్ కిషోర్ కుమార్. ఈ ఇ, ఎస్ ఇ,డి ఇ, అధికారులు పరిశీలించారు.

సుమారు50 వేల మందితో యోగాసనాలు వేసేందుకు అణువుగా ఉన్న ఈ ప్రాంతాన్ని తటస్థంగా ఉంచుతున్నట్లు అవసరాన్ని బట్టి ఈ ప్రాంతాన్ని ఉపయోగించేందుకు ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని,గోల్ఫ్ క్లబ్ గ్రౌండ్ కి గల ఉన్న ప్రధాన ద్వారాలు రాకపోకలకు అణువుగా ఉన్నాయని సుమారు 100 ఎకరాలు గల ఈ ప్రాంతం సుమారు 50 వేల మంది యోగాసనాలకు అనువుగా ఉందని, హెల్త్ సిటీ ప్రాంతంలో గల క్రీడా మైదానాన్ని వాహనాలు నిలిపేందుకు స్థలం పరిశీలించడం జరిగిందని జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి. తెలియజేశారు. జీవీఎంసీ శాలరీ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# క్షతగాత్రులను భరోసా కల్పించిన ప్రభుత్వ విప్.

మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం జూన్ 15.పెన్ పవర్.** గుమ్మలక్ష్మీపురం మండలం, బాతుగుడబ గ్రామానికి చెందిన ఆరుగురు పై శనివారం నాడు పిడుగు పడింది. వారిలో నలుగురు మహిళలు ఇద్దరు పురుషులు ఉన్నారు. ఇద్దరు మహిళలు పరిస్థితి విషమంగా ఉండడంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిని వైద్యులు పరిశీలించి ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం నాడు జిల్లా ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆసుపత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆమె సూచించారు. ఎమ్మెల్యే విజయవాడ వెళ్లి వస్తుండగా మధ్యలోనే ఈ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని ఆమె తన స్వగ్రామానికి కూడా వెళ్లకుండా హుటాహుటిన బాధితులను పరామర్శించడానికి వచ్చినందుకు బాధిత కుటుంబీకులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నామని. మాకు కొండంత ధైర్యం వచ్చిందని అలాగే .తన మానవతా దృక్పధాన్ని చాటుకున్నారని వారు అన్నారు.

# మామిడి రైతులను ఆదుకోవాలి

**తిరుపతి: జూన్ 15.పెన్ పవర్.** చంద్రబాబు ప్రభుత్వం మామిడి రైతులను నిలువునా మోసం చేస్తోందని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వెంటనే మామిడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్కువ పంట వచ్చిన నేపథ్యంలో తక్కువ ధరకు జ్యూస్ ఫ్యాక్టరీలు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం 8 రూపాయలు కిలో కొనుగోలు చేయమని చెప్తే 4 రూపాయలకే కొనుగోలు చేస్తూ మోసం చేస్తున్నారు" అని పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు.

ఉద్యానవన శాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా రైతులను ఎలా గిట్టుబాటు ధర కల్పిస్తారు?. జ్యూస్ ఫ్యాక్టరీలు వద్ద 100 టోకెన్లు వాళ్లకు కావాల్సిన వాళ్ళకే ఇచ్చి, మిగిలిన రైతులకు అన్యాయం చేస్తున్నారు. రాష్ట్రంలో మామిడి రైతుల పరిస్థితి దారుణంగా ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు కిలో 15 రూపాయలు యావరేజ్‌కు మామిడి కొనుగోలు చేశారు. గత మూడేళ్లుగా దాదాపు రూ.22 రూపాయలు గిట్టుబాటు ధర పలికింది. ఇప్పుడు మరి దారుణంగా చంద్రబాబు పాలనలో కిలో 4 రూపాయలకు ఫ్యాక్టరీలు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారు.

ఏలూరు జిల్లా, నూజివీడు, కృష్ణా జిల్లా, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పొదిలిలో వైయస్ జగన్ పర్యటన సందర్భంగా రైతులపై కేసులు పెట్టారు. ఏ పంటకు మీ ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తున్నారో చెప్పాలి. చంద్రబాబు పాలనలో రైతులు గురించి పట్టించుకున్నది ఎన్నడు లేదు. వ్యవసాయం చేయడం దండగ అని చంద్రబాబే అన్నారు" అని పెద్దిరెడ్డి గుర్తు చేశారు.

ఏ ఫ్యాక్టరీలో 4 రూపాయలకు మించి కొనుగోలు చేయడం లేదు జీడి నెల్లూరులో రైతులు ఆందోళన చేశారు. రైతులు సరైన వివరాలు లేకుండా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మామిడి రైతులను ఆదుకోవాలని వైయస్ఆర్‌సీపీ తరపున డిమాండ్ చేస్తున్నా.. రాష్ట్ర వ్యాపారంగా ఉన్న మామిడి రైతులను గిట్టుబాటు ధర 8 రూపాయలు కల్పించి ఆదుకోవాలి" అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో సీఎం చంద్రబాబు భేటీ !



**అమరావతి : పెన్ పవర్ జూన్ 15:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ మధ్య కీలక సమావేశం జరిగింది. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన అనేక కీలక అంశాలు, ముఖ్యంగా పొగాకు రైతుల సంక్షేమం, పంటలకు మద్దతు ధరలు, కేంద్రం నిధుల మంజూరు వంటి అంశాలను ప్రాధాన్యతగా చర్చించారు.

అదేవిధంగా వ్యవసాయం, ఎగుమతులు, దిగుమతులు, పన్నుల కోసం సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రిని కోరారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రికి వివరించారు.

**పొగాకు రైతుల కోసం ప్రత్యేక నిధులు**

పొగాకు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీల కొనుగోళ్లు చేపట్టేందుకు సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్ల కేంద్ర సాయం అందించాలని సీఎం చంద్రబాబు గోయల్‌కు విజ్ఞప్తి చేశారు. అలాగే, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను నియంత్రించేందుకు చట్ట సవరణలు అవసరమని చెప్పారు.

**పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గింపు కోరిన సీఎం**

పామాయిల్ దిగుమతులపై ప్రస్తుతం అమలులో ఉన్న 10% దిగుమతి సుంకాన్ని తగ్గించాలని సీఎం కోరారు. పామాయిల్ రైతులకు నష్టాలు తగ్గించాలనే దృష్టితో, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

**ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాలపై ఆందోళన**

ఆంధ్రప్రదేశ్‌కు కీలకమైన ఆక్వా పరిశ్రమపై అమెరికా 27% దిగుమతి సుంకాలు విధించడంతో రాష్ట్రంలోని 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం తెలిపారు. కేంద్రం, అమెరికా మధ్య చర్చలు జరిపి ఈ సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని గోయల్‌ను కోరారు. అలాగే, రాష్ట్రంలో భారీగా ఉత్పత్తి అయ్యే మామిడి గుజ్జుపై ప్రస్తుతం ఉన్న 12% జీఎస్టీని 5%కి తగ్గించాలని సీఎం సూచించారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో పాటు సీఎం చంద్రబాబు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే గల్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు.

# ఆకాశం మేఘావృతం ... వానలే మాయం

- నైరుతీ వచ్చి 15 రోజులైన కరుణించని వరుణ దేవుడు
- అరకొర వర్షంతో రైతన్నలకు తిప్పలు
- ఇంకా ఏరువాక ప్రారంభించని అన్నదాతలు
- రోజంతా మేఘాల వైపు ఆశల చూపులు
- వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఊరింపులు
- చినుకుజాడ లేని తెలుగు రాష్ట్రాల గ్రామ సీమలు



**హైదరాబాద్ పెన్ పవర్ జూన్ 15:** తెలుగు రాష్ట్రాల్లో వర్షాల పరిస్థితి గందరగోళంగా మారింది. భారత వాతావరణ శాఖ తాజా బులిటెన్ ప్రకారం, జూన్ 17వ తేదీ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నా, వాస్తవ పరిస్థితులు మాత్రం కొంత భిన్నంగా కనిపిస్తున్నాయి. తెలంగాణలో ఆదివారం రోజంతా మేఘాలు కమ్ముకున్నా, వర్షం మాత్రం కొన్ని చోట్లే కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు మధ్య, ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో సాయంత్రం తరువాత జల్లులు పడొచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఎక్కడా భారీ వర్షాలు పడే అవకాశం లేదని తెలిపారు.

సాధారణంగా ఈ సమయంలో నైరుతీ రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురవాల్సిన పరిస్థితి ఉండాలి. కానీ ఈసారి అంచనాలకు విరుద్ధంగా వర్షాలు పెద్దగా కురవడం లేదు. మే నెలలో వచ్చిన వాయుగుండం కారణంగా రుతుపవనాలు ఈశాన్య భారతదేశం వైపు సరిచేయబడ్డాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మేఘాలు ఎక్కువగా ఉన్నా వర్షాలు కురవడం లేదు. ఈ పరిణామం రైతులను మరింత ఆందోళనలోకి నెట్టింది. వాతావరణ శాఖ అంచనాలు సరిగ్గా పని చేయకపోవడం, గతంలో కురిసిన వానలకంటే జూన్‌లో వర్షపాతం తక్కువగా ఉండటం రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఇక వచ్చే రెండు రోజులలో ఆంధ్రప్రదేశ్‌లోనూ మేఘావృత వాతావరణమే కనిపించినా, వర్షాలు పెద్దగా ఉండే సూచనలు లేవు. ఒక్క విశాఖపట్నంలో మాత్రం మధ్యాహ్నం తరువాత తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తరాంధ్రలో రాత్రి 10 గంటల వరకు కొన్ని చోట్ల జల్లులు పడొచ్చని అంచనా. అయినప్పటికీ, రాష్ట్రం మొత్తంగా చూసినప్పుడు పొడి వాతావరణమే కొనసాగుతోంది. ఇదే సమయంలో కర్ణాటక, కేరళల్లో మాత్రం భారీగా వర్షాలు పడుతున్నాయి. అక్కడ 24 గంటల్లో 20 సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అరేబియా సముద్రం నుంచి వచ్చే గాలుల వేగం గణనీయంగా పెరిగింది. అక్కడ గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచుతున్నాయి. ఈ గాలుల ప్రభావం కర్ణాటక, ఏపీ, తెలంగాణల మీద పడుతున్నప్పటికీ, బంగాళాఖాతం నుంచి వచ్చే గాలులు మాత్రం ఈ రాష్ట్రాలను తాకడం లేదు. తెలంగాణలో గాలి వేగం సగటున 18 కిలోమీటర్లుగా, ఏపీలో 21 కిలోమీటర్లుగా నమోదవుతోంది.

**పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..**

ఉష్ణోగ్రతల విషయానికి వస్తే, తెలంగాణలో 33 నుండి 34 డిగ్రీల సెల్సియస్, ఆంధ్రప్రదేశ్‌లో 33 నుండి 37 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. తూర్పు రాయలసీమలో వేడి కాస్త ఎక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు. కానీ గాలుల ప్రభావం వల్ల ఉక్కపోతగా మాత్రం అనిపించకపోవచ్చు. తేమ శాతం చూస్తే, పగటివేళ తెలంగాణలో 63 శాతం, ఏపీలో 48 శాతం ఉండగా, రాత్రివేళ తెలంగాణలో 75 శాతం, ఏపీలో 66 శాతం ఉంది.

**ఉత్తర భారతంలో జోరు వానలు**

ప్రస్తుతం ఉత్తర భారతదేశం, మధ్య భారతదేశాల్లో వర్షాలు కురుస్తున్నా, తెలుగు రాష్ట్రాల్లో వర్షం లేకపోవడం ఆశ్చర్యంగా మారింది. వాతావరణ శాఖ అంచనాలు నిలబెట్టుకోలేకపోతున్న నేపథ్యంలో, ప్రజలు, ముఖ్యంగా రైతులు మళ్లీ మంచి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.

# "పరిష్కారం చూపని" ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఫిర్యాదుదారుని సంతకం తప్ప అందరి అధికారుల సంతకాలు ఉంటాయి కానీ సమస్య పరిష్కారం కాదు**

**మీ సమస్య పరిష్కరించాము. మీ సమస్య పరిష్కరించడానికి వీలుకాదు. మీ సమస్యను పై అధికారులకు పంపించడం జరిగింది**




అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణం

పేదలను కొట్టి పెద్దలకు కొమ్ము కాసే అధికారులు

స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ : తూర్పు నియోజకవర్గం 13వ వార్డు దీన దయాలపురం 9 వ నంబర్ సచివాలయం ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణదారులు. ఇలాంటి నిర్మాణాలు ఈ ప్రాంతంలో అనేకం జరుగుతున్న అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అర్థం పడుతుంది. ఈ నిర్మాణంపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు వాటిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ప్రజా సమస్యల పరిష్కార వేదిక అధికారుల తీరును తప్పుపడుతునా అధికారులు తీరు మారడం లేదు.

భవన నిర్మాణం పై ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం నిర్మాణదారునికి కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి నిర్మాణదారులపై చర్య చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గౌండింగ్‌లో ఎందుకు జాప్యం



PUBLIC GRIEVANCE REDRESSAL SYSTEM
ENDORSEMENT

ఆర్.సి. నెం. VSP20250526 4 525 వారి కార్యాలయము

తేది: 26/05/2025 / zone-2 గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్.

ఫిర్యాదు నెం & తేది: VSP 202505264521 | 26-05-2025

అర్జీదారు పేరు : K. BHASKAR KUMAR

అర్జీదారు ఫోన్ నెం. 9948843184

ఫిర్యాదు వివరములు: 1) 2) 3)

పరిష్కార నివేదిక: (తీసుకున్న చర్య)

ఫిర్యాదు స్థితి : 1) పరిష్కరించడమైనది 2) పరిష్కరింప వీలుకాదు 3) ఉన్నతాధికారులకు నివేదించడమైనది (ఎవరికి పంపినది) 4) కోర్టు పరిధిలోనున్న అంశం

అర్జీదారు సంతకము

తేది:

అధికారి సంతకము

తేది:

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 15:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమాలలో ప్రజా సమస్యల ప్రజా వేదిక కొందరి అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలలోప్రభుత్వం పై నమ్మకం పోగొట్టుకోవడం జరుగుతుంది.

ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది ఆ పరిష్కారాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల ప్రజావేదిక ద్వారా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ ప్రజలలో ప్రభుత్వ పై నమ్మకంతో సమస్యల పరిష్కారం ద్వారా ప్రజలకు చేరువవుతుంది.

ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులు వారి స్వప్రయోజనాల కోసం ప్రభుత్వ ఆస్తులను ఇతర వ్యక్తులకు ధారాధత్తం చేస్తున్నారన్న వార్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ప్రజా సమస్యల ప్రజావేదికలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదు. విచిత్రం ఏంటంటే ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులు తీరును తప్పుపడుతూ ప్రజలే ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆస్తులు కాపాడండి అంటూ ప్రజా సమస్యల ప్రజా వేదిక ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారంటే అధికారుల తీరు బట్టబయలవుతుంది.

మీ సమస్యను పరిష్కరించాం అంటూ ఫిర్యాదుదారునికి ఒక ఫోన్ రావడం జరుగుతుంది. సమస్యను ఏమి పరిష్కరించారు అనే లోగా వాట్సాప్ లో సమస్య పరిష్కరించామంటూ లేదా సమస్యను పై అధికారులకు తెలియజేశామంటూ మెసేజ్ రావడం జరుగుతుంది దానిలో అధికారుల సంతకాలు ఉంటాయి కానీ ఫిర్యాదుదారుని సంతకం ఉండదు. ఫోన్ చేసి వాట్సాప్ ద్వారా ఎండార్స్మెంట్ పంపిస్తారు. ఇంతలో రెండు రోజులు తర్వాత జీవీఎంసీ కార్యాలయం నుండి ఒక ఫోను వస్తుంది అధికారులు మీ సమస్యను పరిష్కరించారా, అధికారుల సేవలకు మీరు సంతృప్తి చెందారా, అంటూ ఫిర్యాదుదారునికి ఫోను రావడం జరుగుతుంది. ఫిర్యాదుదారునికి రెండు ఫోన్ రావడంతో సమస్య పరిష్కరించడం జరిగిందేమో అని భ్రమలో ఉంటాడు కాని సమస్య పరిష్కారం కాదు.

అలాంటి సంఘటన 13 వ వార్డు సచివాలయం 9 పరిధిలో దీనదయాలపురంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణంపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోగా సమస్యను గుర్తించడం జరిగింది సమస్యను పై అధికారులు తెలియజేశామంటూ పలు సెక్షన్లను వివరిస్తూ ఎండార్స్మెంట్ పంపిస్తారు కానీ ఎక్కడి సమస్య అక్కడే ఉంటుంది. ఇలా కాలయాపన చేసి నిర్మాణం త్వర త్వరగా పనిపూర్తి చేయాలంటూ నిర్మాణదారునిపై ఒత్తిడి తీసుకువచ్చి గృహప్రవేశం వరకు కొందరి విలేకరుల తోడుతో మమా అనిపిస్తారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై చర్యలు చేపట్టి ప్రజా సమస్యల ప్రజా వేదిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏడాది పాలన సందర్భంగా చంద్రబాబు పచ్చి అబద్ధాలు

- సూపర్ సిక్స్ అమలు చేసేశామని నిస్సిగ్గుగా ప్రకటన
- ప్రజలకు ఏ పథకం అమలు చేశారో వివరణ ఇవ్వాలి
- కూటమి మోసాలను గణాంకాలతో సహా బయటపెట్టిన మాజీ మంత్రి బుగ్గన
- హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- వైయస్ఆర్‌సీపీ హయాంలో అన్ని హామీలు అమలు
- కూటమి పాలనలో హామీలు ఎగ్గొట్టడమే లక్ష్యం
- వైయస్ఆర్‌సీపీ హయాంలో ఆదాయం పెరిగి, అప్పులు తగ్గాయి
- కూటమి హయాంలో అప్పులు పెరిగి, ఆదాయం తగ్గింది
- ఇంత అసమర్థ పాలన ఎక్కడా చూడలేదు
- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం

**హైదరాబాద్:పెన్ పవర్ జూన్ 15:** ఏడాది కూటమి పాలనలో చంద్రబాబు నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేశానంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడారని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మండిపడ్డారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ పాలనలో అప్పులు తగ్గి, ఆదాయం పెరిగితే, కూటమి ఏడాది పాలనలో ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయంటూ సాధికారికంగా పూర్తి ఆధారాలను, గణాంకాలను వెల్లడించారు. వాస్తవాలను దాచిపెట్టి, అద్భుతమైన పాలనను అందించామని, హామీలపై ఎవరైనా ప్రశ్నిస్తే సహించనంటూ చంద్రబాబు బెదిరింపులకు దిగడం ఆయన దిగజారుడుతనంకు నిదర్శనమని ధ్వజమెత్తారు. తాను వెల్లడించిన గణాంకాలు వాస్తవం కాదు అని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు.

**ఇంకా ఆయనేమన్నారంటే..**

తల్లికి వందనం స్కీమ్ ప్రారంభం, ఏడాది పాలన పూర్తి సందర్భంగా చంద్రబాబు మీడియా ద్వారా పలు అబద్దాలను మాట్లాడారు. సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసేశామంటూ, దానిపై మాట్లాడితే నాలుక మందం అంటూ ప్రతిపక్షంతో పాటు ప్రజలకు కూడా హెచ్చరిక వ్యాఖ్యలు చేశారు. నిత్యం ఆర్థికశాఖపై ముఖ్యమంత్రే సమీక్ష చేస్తుంటే, ఇక ఆర్థికశాఖ మంత్రి ఏం చేస్తున్నారు? ఎక్సైజ్ రెవెన్యూ తాకట్టు పెట్టలేదని మాట్లాడుతున్న చంద్రబాబు రాష్ట్రానికి చెందిన మొత్తం ఖనిజ సంపదను రూ.9000 కోట్లకు తాకట్టు పెట్టిన మాట వాస్తవం కాదా? ప్రభుత్వరంగ ఖనిజాభివృద్ధి సంస్థ ఏపీఎండీసీకి 300 పైచిలుకు మైనింగ్ లీజులు అప్పచెప్పి, వాటిపై అప్పులు తీసుకుంటున్న విషయం నిజం కాదా? చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ఖజానానే అప్పులు ఇచ్చిన వారికి హామీగా పెట్టి, రాష్ట్ర ఖజానా నుంచి నేరుగా డబ్బు తీసుకునేందుకు అనుమతించలేదా?

**పథకాల అమలు ఎప్పుడని ప్రశ్నిస్తున్నాం**

ఎన్నికల ముందు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున 87 లక్షల మందికి ఇస్తామంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. నేడు దానిలో 30 లక్షల మందికి ఎగ్గొట్టారు. అలాగే ఇస్తున్న అరకొర కూడా కేవలం రూ.13వేలు మాత్రమే ఇస్తున్నారు. యాభై ఏళ్ళ నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు నెలకు రూ.4000 చొప్పున పెన్షన్ ఇస్తామన్నారు. ఆడబిడ్డ నిధి కింద 2.07 కోట్ల మందికి నెలకు రూ.1500 ఇస్తామన్నారు. రాష్ట్రంలో 53.50 లక్షల మంది రైతులకు రైతుభరోసా కింద రూ.20వేలు ఇస్తామన్నారు. ఇందుకు ఏడాదికి రూ.10వేల కోట్లకు పైగా అవసరం కాగా, కేవలం రూ.1000 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ఉద్యోగం రాని యువతకు నెలకు రూ.3000, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం, రాష్ట్రంలోని 1,54,047 మందికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం అని ఊదరగొట్టారు. వాటిని ఎప్పుడు ఇస్తారని నేడు ప్రజలు అడుగుతున్నారు. ప్రజల తరుపున ప్రతిపక్షంగా వాటినే వైయస్ఆర్‌సీపీ అడుగుతోంది. వాటికి సమాధానంగా అన్ని సూపర్ సిక్స్ హామీలను ఇచ్చేశానని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉంది. పెర్ఫార్మెన్స్ వర్సెస్ ప్రామిస్ అనే అంశంపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దానిని ఒక కేస్ స్టడీగా తీసుకోవచ్చు.

**బడ్జెట్, వ్యయాలు, సంక్షేమ లెక్కలివి**

వైయస్ఆర్‌సీపీ హయాంలో సంక్షేమ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి ప్రతినెలా పథకాలను నిర్ధిష్టమైన తేదీల్లో అమలు చేశాం. కోవిడ్ వంటి సంక్షోభ సమయంలోనూ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌కు దక్కుతుంది. సూపర్ సిక్స్ అంటూ చెప్పుకునే చంద్రబాబు మొదటి బాల్‌లోనే ప్రజల దృష్టిలో అవుట్ అయ్యారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాం 2023-24లో బడ్జెట్ రూ.2,35,780 కోట్లు. 2024-25లో కూటమి ప్రభుత్వ బడ్జెట్ రూ.2,45,076 కోట్లు. అంటే మా కంటే కూటమి ప్రభుత్వం రూ.10వేల కోట్లు బడ్జెట్ ఎక్కువగా పెట్టింది. వైయస్ఆర్‌సీపీ హయాంలో ఏడాదికి జీతాల కోసం వెచ్చించింది రూ. 52వేల కోట్లు. పెన్షన్లు రూ. 21,500 కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.29,500 కోట్లు, ఇవన్నీ కలిపితే మొత్తం రూ.1,03,000 మా హయాంలో చేసిన వ్యయం. మూలధనం పెట్టుబడి కింద చేసిన వ్యయం రూ.23,300 కోట్లు. మొత్తం బడ్జెట్ రూ. 2,35,780 కోట్లలోనే జీతాలు, పెన్షన్లు, వడ్డీలకు చేసిన వ్యయంను తీసేస్తే మిగిలిన నిధులు సుమారుగా రూ.1,09,000 కోట్లు. ఈ నిధుల నుంచే వైయస్ జగన్ గారు ప్రకటించిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశాం. అలాగే కూటమి ప్రభుత్వంలో కూడా అన్ని వ్యయాలు, మిగులు నిధులు, వాటిని ఎలా ఖర్చు చేస్తున్నారో ఒక సారి చూద్దాం. కూటమి ప్రభుత్వం జీతాల కోసం ఖర్చు చేసింది రూ.59 వేల కోట్లు, పెన్షన్లు రూ.27 వేల కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.31వేల కోట్లు, ఇవన్నీ కలిపితే కూటమి హయాంలో చేసిన వ్యయం మొత్తం రూ.1,18,000 కోట్లు. కూటమి ప్రభుత్వంలో చేసిన మూలధన పెట్టుబడి వ్యయం రూ.19వేల కోట్లు. కూటమి ఏడాది బడ్జెట్‌లోంచి జీతాలు, వడ్డీలు, పెన్షన్లకు చేసిన వ్యయం తీసేస్తే మిగిలిన నిధులు మొత్తం రూ. 1,07,000 కోట్లు. మరి ఇన్ని నిధులు ఉండి కూడా ఎందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదో చంద్రబాబు వివరణ ఇవ్వాలి. కేవలం కూటమి ప్రభుత్వంలో హామీల్లో అమలు చేసింది ఒక్క వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడం తప్ప మరొకటి కనిపించడం లేదు.

**ఏడాదిలోనే తీవ్ర ప్రజావ్యతిరేకత**

ప్రశ్నించడానికే పార్టీ పెట్టాను అంటున్న పవన్ కళ్యాణ్ ఎందుకు దీనిపై మౌనంగా ఉన్నారు? వైయస్ఆర్‌సీపీ హయాంలో ఏడాది బడ్జెట్, కూటమి ఏడాది బడ్జెట్‌ను భేరీజు వేసుకుంటే నిధులను ఎలా వినియోగిస్తున్నారో అర్థమవుతుంది. ఇంత స్పష్టంగా మేం లెక్కతో సహా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను అన్ని ఆధారాలతో సహా చూపిస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో అన్ని దుకాణాలు వెలవెలపోతుంటే, ఒక్క మద్యం దుకాణాలు మాత్రమే కళకళలాడుతున్నాయి. గ్రామాల్లో వ్యాపారాల కోసం కాల్ మనీ నుంచి ఫైనాన్స్ తీసుకుని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఏడాది కూటమి పాలనపై కేకే సర్వేలోనే తీవ్ర ప్రజావ్యతిరేకత ఉందని తేల్చి చెప్పారు.

**అప్పులకు సంబంధించిన వాస్తవాలివి**

అప్పులపైన చంద్రబాబు ఎన్నికల ముందు అనేక అబద్దాలను చెప్పారు. తన అబద్దాలు బయటపడతాయని అప్పుల గురించి బడ్జెట్ బుక్ లో రాకుండా డాక్యుమెంట్‌ను విడుదల చేయడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. అప్పుల గురించి వాస్తవాలను చూస్తే, రాష్ట్ర విభజన జరిగిన నాడు ఉన్న అప్పు రూ.1,40.717 కోట్లు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి అంటే 2019 నాటికి ఉన్న మొత్తం రాష్ట్ర అప్పులు రూ.3,90,247 కోట్లు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అప్పు రూ.2,49,350 కోట్లు. అంటే సీఏజీఆర్ ప్రకారం చూస్తే 22.63 శాతం ఎక్కువగా అప్పులు చేశారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి అంటే 2024 నాటికి ఉన్న మొత్తం రాష్ట్ర అప్పులు రూ.7,21,918 కోట్లు. అంటే అయిదేళ్ళ వైయస్ఆర్‌సీపీ పాలనలో చేసిన అప్పులు కేవలం రూ.3,32,671 కోట్లు. వైయస్ఆర్‌సీపీ హయాంలో సీఏజీఆర్ 13.5శాతం మాత్రమే. ఇవన్నీ కాగ్ నివేదికలో ఉన్న లెక్కలు. వీటిని వక్రీకరిస్తూ వైయస్ఆర్‌సీపీ హయాంలో రూ.14 లక్షల కోట్ల అప్పులు అంటూ చంద్రబాబు విష ప్రచారం చేశారు. శ్రీలకం, కంబోడియాగా ఏపీని మార్చేస్తున్నారంటూ దిగజారుడు ప్రచారం చేశారు.

**సంపద సృష్టి అంటే ఇదేనా?**

సంపద సృష్టిస్తానంటూ చంద్రబాబు హామీలు ఇచ్చారు. వైయస్ఆర్సీపీ పాలనలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం రూ.1,57,768 కోట్లు, అలాగే 2023-24లో రూ.1,73,767 కోట్లు. అంటే ఈ రెండు సంవత్సరాల ఆదాయం చూస్తే పదిశాతం ఆదాయం పెరిగింది. ఏడాది అప్పులు చూస్తే 19 శాతం మాత్రమే పెరిగాయి. అదే కూటమి ప్రభుత్వ తొలి ఏడాదిలోనే అప్పులు 30 శాతం పెంచితే, ఆదాయం మాత్రం కేవలం 3 శాతం మాత్రమే పెరిగింది. ఇదేనా చంద్రబాబు సంపద సృష్టి? 2024 ఏప్రిల్ నాటికి రాష్ట్ర జీఎస్టీ ఆదాయం రూ. 3500 కోట్లు అయితే, 2025 ఏప్రిలో నాటికి వచ్చిన రాష్ట్ర జీఎస్టీ రూ. 2652 కోట్లు అంటే, 24 శాతం తక్కువగా వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రానికి సంబంధించిన పన్ను ఆదాయం 2024లో రూ.7483 కోట్లు కాగా, 2025లో వచ్చిన ఆదాయం రూ. 6569 కోట్లు. అంటే 12 శాతం ఆదాయం పడిపోయింది. పన్నేతర ఆదాయం ఏప్రిల్ 2024లో రూ.442 కోట్లు అయితే, 2025 ఏప్రిల్ నాటికి రూ. 345 కోట్లు. అంటే 22 శాతం తక్కువ. ఏప్రిల్ 2024లో పన్ను, పన్నేతర ఆదాయం కలిపి లెక్కేస్తే రూ. 7925 కోట్లు కాగా, 2025 ఏప్రిల్ నాటికి వచ్చిన మొత్తం ఆదాయం రూ. 6914 కోట్లు. అంటే పన్నెండు శాతం తక్కువ.

**ఉద్యోగుల సొమ్మును వాడేశారు**

ఉద్యోగులకు సంబంధించి పీఆర్సీ, డీఏల అమలు ఏదీ? రాష్ట్ర విభజన జరిగినప్పుడు మొత్తం పబ్లిక్ అకౌంట్ లయబెలిటీస్ రూ.32,997 ఉంది. అందులో ఏపీ భాగం 19,138 కోట్లు. 2014-19 నాటికి రూ.76,516 కోట్లు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన సొమ్మును రూ.57,378 కోట్లు అదనంగా వాడుకున్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న పబ్లిక్ అకౌంట్ లయబెలిటీస్ రూ. 76,038 కోట్లు, అంటే మేం ఉద్యోగుల సొమ్మును వాడుకోకపోగా రూ.478 కోట్లు తిరిగి జమ చేశాం. కానీ ఉద్యోగులకు మా ప్రభుత్వంపై విష ప్రచారం చేశారు.

**రాష్ట్రంలో అరాచక పాలన**

జనాభాను పెంచండి, చూసుకునే బాధ్యత నాదేనని చంద్రబాబు పదేపదే చెప్పారు. ఇప్పుడు ఆయన చేస్తున్నదేమిటీ? ఏడాది పాలన తరువాత కూటమి ప్రభుత్వంలో ప్రజలను బెదిరిస్తున్నారు, ప్రభుత్వం భయపడుతోంది. ఏడాదిలో రాష్ట్రంలో అరాచకం సృష్టించారు. చివరికి ప్రశ్నించే జర్నలిస్టులను కూడా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసి, వేధించారు. కొమ్మినేని శ్రీనివాసరావు వంటి సీనియర్ పాత్రికేయుడి పట్ల దుర్మార్గంగా చంద్రబాబు వ్యవహరించారు.